
# ఓదార్పు

—పాదిలశ్రీరామమూర్తి



రామారావుకు ముగ్గురుపిల్లలు. ముగ్గురూ ముత్యాల్లాంటి వాళ్ళు. రామారావు తన ముగ్గురు పిల్లల్ని చూసుకొని గర్వ పడుతుంటాడు. ముగ్గురూ ఆడ పిల్లలు. 'ముగ్గురూ ఆడపిల్లలేనా' అనే భావం అతనిలో లేదు. ఆడయినా, మగయినా ఒకటేనని అతని ఉద్దేశం.

రామారావుకు వళ్ళు మండే విషయాల్లో మొదటిది ఇతరులు తమ మీద చూపించే అనవసరమైన ఓదార్పు.

''మీకు పిల్లలెంతమంది?''

''ముగ్గురు''

''ఆడ ఎందరు? మగ ఎందరు?''

''ముగ్గురూ ఆడపిల్లలే......''

---


# జిజ్ఞాస

## సప్త సముద్రాలు

అది గోలోకం. ఆ లోకంలో 'విరజ' అనే అందమైన గోప యువతి. ఆమె అందం మాటలకు అందనిది. ఆమె గుణగణాలు వర్ణనాతీతాలు. ఆమె పేరు విని, ఆమె రూపలావణ్యాల వర్ణనా విని, ఆమె సుగుణ సంపదా విని శ్రీకృష్ణుడు ఆకర్షితుడై ఆమెను మనసా వాచా కర్మణా ప్రేమించి పెళ్లి చేసుకుని అక్కడా కాపురం పెట్టాడు. వాళ్ల దాంపత్య ఫలితంగా విరజకు ఏడుగురు కుమారులు కలిగారు. భార్యా బిడ్డలతో శ్రీకృష్ణుడు సుఖంగా ఉన్నాడు.

ఓ రోజు పూరి చివర ఏడుగురు అన్నదమ్ములూ కందుక క్రీడ ఆడుకుంటున్నారు. పెద్దవాళ్లతో సమానంగా ఆడలేని కడపటివాడు ఓడి ఏడుస్తూ తల్లి వద్దకు వచ్చాడు. కొడుకు దుఃఖం చూసి వాడ్ని





''అయ్యో! పాపం.....ముగ్గురూ ఆడపిల్లలేనా! *ఈసారి మగ పిల్లవాడు పుడ్తాడులెండి.''*

'పుట్టడు''

''అదేం''

''అదంతే...ఆపరేషన్ చేయించుకొన్నాను.''

''అయ్యయ్యో వంశోద్ధారకుడు మగపిల్లవాడు లేకపోతే ఎలాగండీ.''

ఇలాంటి సందర్భాలు అతనికి నచ్చవు.

మగ పిల్లవాడు లేకపోతే కొంప మునుగుతుంది కాబోలు. వంశోద్ధారకుడు చచ్చాక వదిలే తర్పణాలు, తద్దినాలు, వీటికి అర్థం లేదు. అతని ఉద్దేశంలో తను చింత పడుతూంటే ఇతరులు ఓదారిస్తే చింత కొంత తగ్గవచ్చు. కానీ తమ అసలు చింతే పడకపోతే ఓదార్పు వల్ల బాధ ఏర్పడుతుంది. ఈ ఓదార్పులు ఉట్టి పైపై మాటలు. హృదయంలో మంచి వచ్చేవి కావు. మొదటి నుంచీ అలా అలవాటు పడ్డారు. ఏ ఏ సమయానికి ఆయా ఓదార్పు మాటలు సిద్ధంగా ఉంటాయి మనుషుల దగ్గర. ఇదంతా సొంత ఆలోచన లేనివాళ్ళు చేసేపని. అదంటే రామారావుకు గిట్టదు. ఓదార్పుల సందర్భాలు ఎక్కువైపోయాయి. 'ముగ్గురు ఆడపిల్లలు అనగానే బావుంది' అనిఅనేవాడు ఒక్కడూకనిపించలా అతనికి:

ముగ్గురు ఆడపిల్లల భవిష్యత్తు గురించి రామారావు బాధపడటం లేదు. ఇతరులు క్షణం బాధ పడినట్టు నటిస్తున్నారు. అంతే.

ఈ ఓదార్పుల న్యూసెన్సు నుంచి తప్పించుకోటం ఎలా అన్నది అతనికి చాలా రోజుల వరకూ అర్థం కాలేదు.

ఒక రోజున నేనిచ్చిన సలహా బాగా పనిచేసింది. ఆ మరువాటి నుంచి పిల్లలు ఎంతమంది అని ఎవరైనా అడిగితే ముగ్గురు మగపిల్లలని చెప్తున్నాడు.

ఇప్పుడు ఓదార్పుల న్యూసెన్స్ అతనికి లేదు. పైగా అదృష్టవంతులని పొగుడుతున్నారు కూడా.

రామారావుకు ఇప్పుడు హాయిగా వుంది. ●

ఓదార్చి తిరిగి అన్నగారితో ఆడుకోడానికి పంపి తీసుకెళ్ళడానికి విరజ వాడితో కూడా వెళ్లింది. అంతలోనే మని శ్రీకృష్ణుడు మాయమయ్యాడు.

తిరిగొచ్చిన విరజ ఇంట్లో శ్రీకృష్ణుడు కనిపించక ఇల్లూ, వీధీ, వాడా, వూరూ అంతా వెతికింది. ఎక్కడా కృష్ణుడు కన్పించలేదు. భర్త మాయమయ్యాడనీ ఇక తిరిగిరాడని ఆమెకు తెలిసిపోయింది. ఏడుగురే కాదు ఎందరు సంతానమున్నా వాళ్లంతా స్త్రీకి భర్త తర్వాతే ! ఆమె కన్నీరు మున్నీరుగా దుఃఖించింది. ఆమె గుండె చెరువై, వాగై, వరదై, ఏరై, సముద్రమైంది. ఆ దుఃఖంలో యుక్తాయుక్తాలు మరిచిన విరజ తన ఏడుగురు కొడుకుల్నీ సముద్రాలు కండని శపించింది. ఆ శాపజలంలో కరిగి ఏడైన బిడ్డలు ఏడు సముద్రాలుగా అయిపోయారు.

— దొర్నిపాటి వైజయంతి

## ఉదయవాణి

వాచస్పతి



పేరు:— వి సంయుక్త

పుట్టినతేదీ:— 6—4—1983, బుధవారం పగలు గంటలు 11-40

జన్మస్థలం:— వరంగల్

తండ్రిపేరు:— వి.సుందరం

తల్లిపేరు:— వి. హేమవతి

సున్నితమైన మనస్తత్వాన్ని, పట్టుదలను సూచించే కర్కాటక లగ్నం వీరిది. జ్ఞాపకశక్తి బాగా ఉంటుంది. ఉద్రేక, ఉద్వేగాలు వీరిలో అధికంగా ఉంటాయి. వీరి జాతకంలో రవి గురువులకు 120 డిగ్రీలకోణ దృష్టి ఉన్నది. గురువు స్వక్షేత్రమైన ధనుస్సులో రవి ఉచ్చతో ఉన్నారు. దశమభావంలో రవి, బుధ, కుజులున్నందున ఈ జాతకులు అదృష్టవంతులవుతారు.

మెడిసెన్, నర్సింగ్, హోమ్‌సైన్సుకుసంబంధించిన కోర్సులు వీరికి అనువైనవి. నక్షత్రం ఉత్తరాషాఢ రెండవపాదం, చంద్రరాశి మకరం, సాయన సూర్య రాశి మేషం.



పేరు:భార్గవి.

పుట్టిన తేదీ: 5—5—1980, మధ్యాహ్నం గంటలు 3.40, సోమవారం

తండ్రిపేరు:వి.కృష్ణ మూర్తితల్లిపేరు: దత్తాత్రేయ కుమారి.

జన్మస్థలం: సికింద్రాబాద్.

సౌమ్యులు, సహృదయులు, ఇతరులను ఆకట్టుకోగల గుణం గల వీరిది తులా లగ్నం. విద్యాకారకుడైన వీరి నవమాధిపతి బుధుడు స్వక్షేత్రంలో బలంగా ఉన్నాడు. బుధ, శుక్రులకు కంజక్షన్ స్థితి ఉన్నది. అందువల్ల మంచి తెలివితేటలు వీరికి ఉంటాయి. లాభాధిపతియైన రవితో శనికి ట్రయిన్ దృష్టి ఉన్నందున జీవన రంగములో వీరి ఆశలు, ఆకాంక్షలు పూర్తి అవుతాయి.

సాంఘిక సేవ, లలిత కళలు, టెక్స్‌టైల్స్‌కు సంబంధించిన కోర్సులు వీరికి అనువైనవి. నక్షత్రం పుర్వాషాఢ మూడవ పాదం, చంద్రరాశి ధనుస్సు. సాయన సూర్యరాశి వృషభం.



పేరు:— కె.దీప్తి

పుట్టిన తేది:— 31—8—85 శనివారం ఉదయం గంటలు 7—10

జన్మస్థలం:— ఖమ్మం

తండ్రిపేరు:— కె.లక్ష్మీనర్సింహారావు

తల్లిపేరు:— కె.లక్ష్మి

కన్యాలగ్న జాతకులైన వీరు జీవనరంగంలో అపర గాత్మకమైన ప్రగతిని సాధిస్తారు. విచక్షణా శక్తి బాగా ఉంటుంది. సహేతుకంగా ఆలోచించగలరు. లగ్నాధిపతి అయిన బుధునికి యురేనస్ శుభదృష్టి ఉన్నది. శని చంద్రులకు 120 డిగ్రీల ట్రెయిన్ దృష్టి ఉన్నది. వీరిలో ఉద్రేక ఉద్వేగాలు అధికంగా' ఉంటాయి.

వైద్యం, ఆరోగ్యం, విద్యాబోధన, గణాంకశాస్త్రం, నర్సింగ్‌కు సంబంధించిన కోర్సులు వీరికి అనువైనవి. నక్షత్రం పుర్వాభాద్ర మొదటిపాదం, చంద్రరాశి కుంభం, సాయన సూర్యరాశి కన్య.



పేరు:—హెచ్.షమీర్

జన్మతేదీ:— 6.5.1986, మంగళవారం ఉదయం 10.30 గం.లకు

జన్మస్థలం:—అనంతపురం

తండ్రిపేరు:—హెచ్.ఆజాద

తల్లిపేరు:—హెచ్.షబీనా బేగం

కర్కాటక లగ్నం వీరిది. దశమంలో చంద్ర బుధులున్నందున ఈ జాతకుడు మంచి తెలివితేటలను కలిగి ఉంటాడు. నవమంలో గురువున్నందున ఉన్నత విద్యలభిస్తుంది. దయగల ప్రభావం సున్నితమైన మనస్సు వీరిది. తమ కుటుంబం పట్ల విశ్వాసాన్ని కలిగి ఉంటారు. సాంఘికసంక్షేమం, ఆర్కియాలజీ,తోటల పెంపకం, మెడిసిన్‌కు సంబంధించిన కోర్సులు అనువైనవి. నక్షత్రం రేవతి రెండవ పాదం, చంద్రరాశి మీనం, సాయన సూర్య రాశి వృషభం.